విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,


# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 3 జూలై 2026


# దళితుల ఆనాటి ఉద్యమంఈ నాటి పుణ్య భలం. బి. సి. ఆర్. దాస్

అనంతపురం, జూలై 2 (అనంత ప్రభ)

అనంతపురం దళితుల ఆశ కిరణం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వంలో గత ముప్పై రెండు సంవత్సరాలుగా మాదిగ దండోరా ఉద్యమంలో అనంతపురం జిల్లా పాత్ర..

1994 జులై 7 న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వంలో ఏర్పడిన దండోరా ఉద్యమంలో అనంతపురం జిల్లా పాత్ర కీలకమైన పాత్ర.

మంద కృష్ణ మాదిగ అన్నగారు ఆధ్వర్యంలో 1997 లో జరిగిన మహా పాదయాత్రకు అనంతపురం జిల్లా నుంచి వై. కే.విశ్వనాథ్, ఎల్లప్ప గారి గంగాధర్, కేబీ మధు వీళ్ళ ముగ్గురు పాదయాత్ర మొదలైనప్పుడు నుంచి చివరి వరకు పాల్గొనడం జరిగింది. ఈమహా పాదయాత్రలో యువసేనకు నాయకత్వం వహించింది మన జిల్లా వాసి వై.కే. విశ్వనాథ్ అన్నగారు.

అనాటి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యానికి నిరసనగా 1998 లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలలో భాగంగా తాడిపత్రికి చెందిన తెల్లబండ్ల రవి మాదిగ బండారు శంకర్ టైలర్ కంబగిరి స్వామి పెద్ది రాజు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం ఆ తరువాత దురదృష్టవశాత్తు తెల్లగుండ్ల రవి మాదిగ చనిపోవడం చాలా బాధాకరం.

ఎస్సీ వర్గీకరణ కోసం మొట్టమొదటి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిగా తెల్ల బండ రవి మాదిగ చరిత్రలో నిలబడిపోయారు.

ఆ తర్వాత అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఎస్సీ వర్గీకరణ కోసం ఎగిడి మల్లయ్య సీఎం నరసింహులు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది.

ఆత్మహత్యయత్నాలు నిరసన గా అనంతపురం జిల్లా లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం బంద్ కార్యక్రమాలతో జిల్లా అటుకు పోయింది.

ఆ తర్వాత ఎస్సీ వర్గీకరణ కోసం మొదటి ప్రాణ త్యాగం చేసినతెల్లబండ్ల రవి మాదిగ గారి సంతాప సభను తాడిపత్రి మండలం ఎర్రగుంటపల్లిలో ఉద్రిక్తత వాతావరణం లో జరిగింది. ఆ తర్వాత ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఐదుగురిని వాళ్ళ ఊర్లకు వెళ్లి పరామర్శించిన మందకృష్ణ మాదిగ అన్నగారు.

ఆ తర్వాత ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ జాప్యానికి నిరసనగా పామిడి మండలం గజరంపల్లి ప్రభాకర్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం.

ఎస్సీ వర్గీకరణ జాప్యానికి నిరసనగా 2008లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారు మరో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో అనంతపురం జిల్లాలో మిల్టెంట్ ఉద్యమాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసును తగలబెట్టడం డి ఈ ఓ ఆఫీస్ జీపును తగలబెట్టడం అగ్రికల్చర్ ఆఫీస్ జీపును తగలబెట్టడం కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో బస్సును తగలబెట్టడం గుంతకల్ నియోజకవర్గం కసాపురం దగ్గర బస్సును తగలబెట్టడం ఉరవకొండలో ప్రభుత్వ జీపును తగలబెట్టడం ఇలాంటి ఎన్నో మిల్టెంట్ ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లిన నాయకులు ఎంతోమంది అందులో బీసీఆర్ దాస్




డబ్బాల శ్రీరాములు బండారు కదరప్ప బేకరీ గంగాధర్ భాను ప్రకాష్ గుద్దిళ్ళ నాగరాజు ఇలా ఎంతోమంది కార్యకర్తలు జైలు జీవితాన్ని గడపడం జరిగింది. నేను కూడా ఈ కేసులో ఐదవ ముద్దాయి కానీ కొంతమంది పెద్దల సహకారంతో నా పేరును మల్లయ్య పేరునుతప్పించడం జరిగింది. కానీ ఈ 45 రోజులు జైల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులు మా ఇద్దరినీ నానా దుర్భాషలతో మమ్మల్ని ఇబ్బంది పెట్టడం జైల్లో ఉన్నవారు పిటి వారెంట్ పైన కోర్టుకు వస్తే వాళ్లకు ఏమి సమాధానం చెప్పలేక అక్కడ దాకపోవడం కూడా జరిగింది. ఆ తర్వాత జైల్లో ఉన్న వారి కుటుంబాల అవసరాలు బెయిల్ కోసం ప్రయత్నాలు చేసి చివరికి 45 రోజుల తర్వాత వీళ్ళందరికీ బెయిల్ జరిగింది.

ఈ బెయిల్ విషయంలో ఉచితంగా కేసు వాదించి బెయిల్ ఇప్పిచ్చిన భీమన్న సార్ గారికి ధన్యవాదాలు.

2013లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు తిరుపతికి వచ్చిన సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జాప్యానికి నిరసనగా ఆయన కాన్వాయ్ నీ జిల్లాకు చెందిన బి సి ఆర్ దాస్ అన్నగారు నిషార్ అహ్మద్ ఈ ఇద్దరు మంద కృష్ణ మాదిగ అన్నగారి జెండాలను పట్టుకొని కాన్వాయ్ కి అడ్డుపడడం జరిగింది కాన్వాయ్ నిఅడ్డుకోవడంతో అక్కడ ఉన్న భద్రత సిబ్బంది ఇద్దరి పైన దాడి చేసి కొట్టడం అదుపులోకి తీసుకొని ప్రశ్నించడం జరిగింది.

ఇలా చెప్పుకుంటూ పోతే పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వంలో జరిగిన మాదిగ దండోరా ఉద్యమంలో బలిదానాలలోనూ త్యాగాలలోను మిల్టెంట్ ఉద్యమాలను జైలుకు పోవడం ప్రధానమంత్రి సైతం అడ్డుకోవడంలోనూ అనంతపురం జిల్లాలోని మాదిగల పాత్ర నాయకుల పాత్ర మరువలేనిది.

అందుకే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నగారు ఒక సందర్భంలో ఒక మాట అన్నాడు అనంతపురం జిల్లా అంటే త్యాగాల జిల్లా కమిట్మెంట్ జిల్లా అని ప్రశంసించడం మన జిల్లాకు దక్కిన గౌరవం.

## జనసేన పార్టీ కమిటీల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న నాయకులకు ఆహ్వానం, ఇన్చార్జ్ గౌతమ్ కుమార్



ఉరవకొండ, జులై 2 (అనంత ప్రభ)

అనంతపురం పార్లమెంటు నుంచి గ్రామస్థాయి వరకు నూతన కమిటీలు ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ కసరత్తు నిర్వహిస్తూ ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం 29-06-2026 నుండి 03-07-2026 వరకు ఈ ప్రక్రియ జరుగును. అందులో భాగంగా ఉరవకొండ నియోజకవర్గం కార్యక్రమం అనంతపురం నందు 2/7/2026 అనగా గురువారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవును ,ఉరవకొండ నియోజకవర్గం లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా అనంతపురం పార్లమెంటు స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ తెలిపారు. అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం పార్లమెంట్ కమిటీ అబ్జర్వర్, టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కమిటీల ఏర్పాటు ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు.

పార్టీ నిర్మాణమే మన తొలి ప్రాధాన్యత. అనంతపురం పార్లమెంటు పరిధిలోని ఉరవకొండ నియోజకవర్గలో, మండలాలు, పంచాయతీ లలో , గ్రామాల్లో పార్టీ కమిటీలు వేయడం జరుగుతోంది. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ఆసక్తి, అంకితభావం ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ గౌతమ్ కుమార్ అన్నారు.

కమిటీల్లో పనిచేయడానికి ఆసక్తి ఉన్నవారు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు, కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిబద్ధతతో పనిచేసే వారికి కమిటీల్లో తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని పిలుపునిచ్చారు.

జనసైనికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. గురువారం రోజున సభ్యత్వ కార్డు తీసుకొని అనంతపురం నందు గురువారం రోజున శ్రీ 7 కన్వెన్షన్ హాల్ నందు హాజరు కాగలరని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వజ్రకరూరు మండలం అధ్యక్షులు కేశవ్, విడపనల్ మండల అధ్యక్షులు గోపాల్, బెలుగుప్ప నాయకులు పాల్గొన్నారు

# బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్





- కాపర్ బెడ్డింగ్ పనులను పరిశీలిస్తున్న ఆర్థిక మంత్రి
- పనులను చురుగ్గా సాగించాలని కాంట్రాక్టర్లకు ఆదేశం
- పనుల నాణ్యతలో ఎక్కడ రాజీ పడకూడదు

కూడేరు, జులై 2 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని జయపురం, రామసాగరం మధ్య పెన్నానది బ్రిడ్జి ఎర్త్ వర్క్ (కాపర్ పనులను) రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం రోజున ఇంజనీర్లు కాంట్రాక్టర్ తో కలిసి పనులను పరిశీలించారు. పెన్నా నదిలో స్టోరేజ్ వాటర్ ఉన్న దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జ్ ను ఎంత ఎత్తున నిర్మించాలి ఎంత పొడవునా నిర్మించాలి పనుల అనుకూలాన్ని బట్టి బ్రిడ్జిను ఏ డిజైన్లో రూపొందించాలి తదితర అంశాలపై ఇంజనీర్లను కాంట్రాక్టర్ అడిగి తెలుసుకున్నారు.కాగా బ్రిడ్జి మాత్రం వీలైనంత తొందరగా నిర్మాణ పనులను పూర్తి చేశాలగా చూడాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎర్త్ వర్క్ నుండి సిమెంట్ నిర్మాణ పనుల చివరి దశ వరకు నిర్మాణ పనుల్లో ఎక్కడ రాజీ పడకూడదని బ్రిడ్జి పనులలో నాణ్యత లోపించినట్లయితే సహించబోమని మంత్రి అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తెదేపా మండల కన్వీనర్ మురళి, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు కె.బి మర్రిస్వామి చోళసముద్రం మాజీ సర్పంచ్ భర్త వడ్డే రాజు, డీలర్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, చోళసముద్రం ఉరవకొండ కేశన్న, జయపురం తెలుగుదేశం నాయకులు బోయ మర్రిస్వామి, బోయ సంగప్ప, తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు

## రాజీ పడదగ్గ కేసుల పరిష్కారానికై కృషి చేయండి న్యాయ సేవ అధికారి సంస్థ ఎన్.రాజశేఖర్




అనంత, జూలై 2 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కోర్టు ప్రాంగణంలో గల న్యాయ సేవా సదన్ నందు అనంతపురం అర్బన్, రూరల్ పరిధిలో గల పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు మరియు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, మరియు పోలీస్ వారితో గురువారం అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎం.రాజశేఖర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జులై 11వ తారీఖున జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అనంతపురం అన్ని స్టేషన్ల పరిధిలోగల రాజీ పడదగ్గ కేసులను నిర్ధారించి వాటి వాటి పరిష్కారానికోసం శాయశక్తులా కృషి చేయాలన్నారు. మన అనంతపురం జిల్లాలో సంఖ్యాపరంగా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేటట్టు కృషి చేయాలని హాజరైనటువంటి పోలీస్ అధికారులను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జడ్జి ఎం.రాజశేఖర్ కోరారు. ఈ సమావేశంలో అనంతపురం రూరల్ డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ వారి వారి పరిధిలో గల స్టేషన్లో అర్హత కలిగిన కేసులను గుర్తించాలని వారి అధికారులను కోరుతూ కావలసినటువంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో అనంతపురం వన్ టౌన్, టూ టౌన్, పోర్ట్ టౌన్, రూరల్ మరియు ట్రాఫిక్ బుక్కరాయసముద్రం ఇన్స్పెక్టర్లు మరియు రాప్తాడు ఇటుకలపల్లి ఆత్మకూర్, గార్లదిన్నె మరియు నార్పలకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు

## వ్యవసాయ అటవీ, వాతావరణ మార్పులకు అనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమం



రాప్తాడు, రూరల్ జూలై 2 (అనంత ప్రభ)

రాప్తాడు రూరల్ మండలం కురుగుంట గ్రామంలో గ్రామంలోవ్యవసాయ అటవీ మరియు వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ జీవనోపాధుల ప్రాజెక్టులో భాగంగా మొక్కలు నాటిన అనంతర కురుగుంట గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలంలోని 7 గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు. మహిళా రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ శిక్షణను రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఇన్ఫోసిస్ సహకారంతో నిర్వహించారు.కార్యక్రమంలో రెడ్స్ డైరెక్టర్ భానుజా మేడమ్, సేట్రీ ప్రతినిధులు, బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణులు రాహుల్ , శివ , పవన్, లక్ష్మణ్ , అనంతపురం హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ మరియు రెడ్స్ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో రైతులకు ఈ అంశాలపై అవగాహన కల్పించారు.మొక్కలు నాటడం అనంతర నిర్వహణా పద్ధతులు నేల పరీక్షలు నిర్వహించడం మరియు నేల సారాన్ని పెంపొందించే విధానాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు ఇతర పోషక ఎరువుల సరైన వినియోగం నీటి సంరక్షణ మరియు సమర్థవంతమైన నీటిపారుదల నిర్వహణ పశువుల వల్ల మొక్కలకు నష్టం జరగకుండా ఫెన్సింగ్ వంటి రక్షణ చర్యలు చేపట్టడం. శాస్త్రీయ పద్ధతుల ద్వారా మొక్కల జీవన శాతం మరియు పెరుగుదలను మెరుగుపరచడం.శిక్షణ సందర్భంగా ఇన్ఫోసిస్, సేట్రీస్ నుండి వచ్చిన నిపుణుల బృందం రైతులతో ప్రత్యక్షంగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు

# మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో వేగవంతమైన ప్రధాన ఇరిగేషన్ కాలువ అభివృద్ధి పనులు



ధర్మవరం, జులై 2 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఆదేశాల మేరకు పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో చర్యలు వేగవంతమవుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రహదారులపై బురద పేరుకుపోవడం, కాలువల్లో నీరు నిల్వ ఉండడం, డ్రైనేజీ సమస్యలు తలెత్తడంతో మంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో గురువారం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, శ్రీదేవి హాల్ సమీపంలోని ప్రధాన ఇరిగేషన్ కాలువ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులు, కాలువ వెడల్పు, ఎత్తు పెంపు చర్యలు, అలాగే పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ప్రత్యేకంగా ఒకప్పుడు సుమారు 15 అడుగుల వెడల్పుతో ఉన్న ప్రధాన ఇరిగేషన్ కాలువ ఆక్రమణల కారణంగా కేవలం ఒకటిన్నర అడుగు మేరకు కుదించబడిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, కాలువను పూర్వ వైభవానికి తీసుకురావడానికి అధికారులు చేపడుతున్న చర్యలను హరీష్ బాబు నిశితంగా పరిశీలించారు. వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా కాలువలోని పూడికను పూర్తిగా తొలగించి, నీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాలువ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు హరీష్ బాబు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ప్రధాన ఇరిగేషన్ కాలువలో ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తాచెదారం వేయకూడదని, కాలువలను చెత్త కుప్పలుగా మార్చడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. శుభ్రమైన పరిసరాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అలాగే కాలువ సమీపంలో ఉన్న చేనేత మరియు నేసిన చీరలకు రంగులు అద్దే ఫ్యాక్టరీల యజమానులకు కూడా స్పష్టమైన సూచనలు చేశారు. ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే రంగుల వేస్ట్ వాటర్ను నేరుగా కాలువలోకి విడుదల చేయరాదని, నిబంధనలకు అనుగుణంగా సరైన పైపులైన్ మరియు శుద్ధి విధానాలను పాటిస్తూ మాత్రమే డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేయాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే శ్రీదేవి హాల్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్లకు సంబంధించిన పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో చిన్న నిర్లక్ష్యం కూడా ప్రజలకు పెద్ద ఇబ్బందులకు దారితీస్తుందని పేర్కొంటూ, మంత్రి విజన్కు అనుగుణంగా పట్టణంలో శాశ్వత పరిష్కారాలే లక్ష్యంగా పనులు సాగాలని అన్నారు. ధర్మవరం పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సౌకర్యాల మెరుగుదల విషయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రతి సమస్యపై వేగంగా స్పందిస్తూ శాశ్వత పరిష్కార దిశగా చర్యలు కొనసాగుతున్నాయని హరీష్ బాబు తెలిపారు



AP 4PG 3- 7- 2026 FRIDAYqxp_Layout 1 02-07-2026 10:33 PM Page 2



## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి



యాడికి, జులై 2 (అనంత ప్రభ)

ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా యాడికి మండల కేంద్రంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు పోలింగ్ స్టేషన్ 76, 77లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత బీఎల్ఓల పనితీరును సమీక్షిస్తూ ఇప్పటివరకు ఓటర్ల నుంచి ఎన్ని దరఖాస్తు ఫారాలు సేకరించారో, వాటిలో ఎన్ని ఫారాలను బీఎల్ఓ యాప్‌లో అప్‌లోడ్ చేశారో, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫారాల సేకరణ, అప్‌లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని బీఎల్ఓలకు సూచించారు. అలాగే ప్రతి దరఖాస్తు ఫారంలో తప్పనిసరిగా అన్ని కాలమ్‌లను సరైన సమాచారంతో ఎలాంటి తప్పులు లేకుండా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు

## తెలుగు చైతన్య వేదిక శిక్షణ పూర్తి చేసిన టీడీపీ నాయకులకు అభినందన పత్రాలు




యాడికి, జులై 2(అనంత ప్రభ)

గ్రామీణ పేదల సాధికారత, సమగ్ర సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీజీఆర్‌జీ) కార్యక్రమాన్ని గురువారం యాడికి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్‌కుమార్, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల శ్రామికులకు సంవత్సరానికి 125 రోజుల వరకు మెరుగైన వేతనంతో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, కూలి చెల్లింపులను సకాలంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ పథకం గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ

కార్యక్రమంలో హోసింగ్ ఏఈ లోకేష్ కుమార్, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ కోఆర్డినేటర్ గా నియమితులైన హలుకూరు కాంతరాజు కి ఘనంగా సన్మానం



మడకశిర, జులై 2 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా ఎత్తిపోతుల పథకం మరియు గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్ ఫోర్స్ కమిటీ కోఆర్డినేటర్ గా నియమితులైన హలుకూరు కాంతరాజు గారికి అభినందలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై సి గోవర్ధన్ రెడ్డిగారు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్ గారు,

వారితో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి నాగభూషణరెడ్డి, మండల కన్వీనర్లు త్రిలోక్ నాథ్, డి యల్ యంజారే గౌడ్, తాలూక రాజ సెల్ అధ్యక్షులు శివన్న, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణ మండల బూత్ మేనేజర్ రామ్మూర్తి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సురేష్ మాజీ సర్పంచ్ నగేష్ , మాజీ సర్పంచ్ అశ్వర్థ, పేలుబండ ప్రసాద్ సీనియర్ నాయకులు జెకె నరసింహామూర్తి ఉదుగురు తిప్పయ్య పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘునందన్, పట్టణ కార్యదర్శి అక్కంపల్లి నాగభూషణరెడ్డి,బి ఎల్ ఏ భోజి, ఉదుగూరు నాగరాజు మరియు జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగం నాయకులు,మరియు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది




## యదుర్గంలో ప్రోటోకాల్ కు తూట్లు...మొద్దు నిద్రలో ఉన్నతాధికారులు :చిందనూరు నాగరాజు ఆగ్రహం



రాయదుర్గం, జులై 2 (అనంత ప్రభ)

రాయదుర్గం మండలంలో నిన్నటి దినం నగరవణాన్ని ఎమ్మెల్యే తనయుడు కాల్వ భరత్ ప్రారంభించడానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు తీవ్రంగా తప్పుపట్టారు. అసలు ఏ అధికారం ఉందని అతనితో ప్రారంభిస్తారని ప్రశ్నించారు. రాయదుర్గంలో ప్రోటోకాల్ ఇంతగా ఉల్లంఘన జరుగుతుంటే ఉన్నత అధికారులు ఉన్నట్టా లేనట్టా అంటూ ప్రశ్నించారు. నగర వనానికి రెండు కోట్లు ఖర్చయిందని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఏ దానికి ఎంత ఖర్చు అయ్యిందో ప్రజలకు తప్పక తెలపాలన్నారు. నగరవనం పనులలో అవినీతి అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేశారు. వెంటనే ఉన్నత అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘన పై సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన దామోదర్ రెడ్డి, రామాంజనేయులపై తక్షణమే విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాయదుర్గం సీనియర్ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యుని హోదాలో ఉన్న కాల్వ శ్రీనివాసులకు ప్రోటోకాల్ అమలు పరచడంలో విఫలం చెందారన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లో గతంలోనూ అధికారులు అత్యుస్ స్థాహం ప్రవర్తిస్తూ ప్రోటోకాల్ కు దగ్గరుండి తూట్లు పొడుస్తుండడం దుర్మార్గమన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో నగర వనానికి ఖర్చయిన లెక్కలను ఆధారాలతో సహా ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గనుక జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తాము డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని అక్కడ కూడా స్పందన కరువైతే సుప్రీం కోర్టుకెళ్లి కేసు దాకలు చేసి అవినీతి ఆరోపణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ముందుకెళ్తామని హెచ్చరించారు.

## యాడికిలో వికసిత్ భారత్ జి రామ్ జి ప్రారంభము




యాడికి, జులై 2(అనంత ప్రభ)

గ్రామీణ పేదల సాధికారత, సమగ్ర సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీజీఆర్‌జీ) కార్యక్రమాన్ని గురువారం యాడికి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్‌కుమార్, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల శ్రామికులకు సంవత్సరానికి 125 రోజుల వరకు మెరుగైన వేతనంతో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, కూలి చెల్లింపులను సకాలంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ పథకం గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ

కార్యక్రమంలో హోసింగ్ ఏఈ లోకేష్ కుమార్, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సమావేశం



యాడికి, జూలై 2(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటరు ఫారాల పంపిణీ, ఫారాలను సక్రమంగా పూర్తి చేయించడం, వాటిని సేకరించడం వంటి ప్రక్రియలో రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా మార్పులు తదితర అంశాలకు సంబంధించిన ఫారాలను ప్రజలకు అందించి, సకాలంలో సేకరించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరి సహకారంతో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు నాగముణిరెడ్డి, బిజెపి మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా చౌడయ్య, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు అవుకు నాగరాజు, రామ్మోహన్ తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలికల భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు



యాడికి, జూలై 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినులకు భద్రత, చట్టపరమైన హక్కులు, ఫోక్సో చట్టము, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎస్ఐ గోపాల్, ఏఎస్ఐ వెంకటేష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ శ్రీదేవి, సచివాలయ మహిళా పోలీసు ఇంద్రజ పాల్గొని విద్యార్థినులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా తెలిసినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, అలాగే అత్యవసర పరిస్థితుల్లో 112, మహిళల సహాయానికి 181, చిన్నారుల సహాయానికి 1098 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని వివరించారు. విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా దాచిపెట్టకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు

## ఆదోనిలో ఘనంగా విజేత హాస్పిటల్ ప్రారంభం.. అత్యాధునిక వైద్య సేవలు ఇక ప్రజలకు చేరువ



ఆదోని, జులై 2 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజేత హాస్పిటల్ ఘనంగా ప్రారంభమైంది. వైద్యుల చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నమిత మాట్లాడుతూ ఆదోని ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన మరో నాణ్యమైన ఆసుపత్రి అందుబాటులోకి రావడం ఆనందదాయకమని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సరసమైన ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. “ఆరోగ్యమే మహాభాగ్యం” అనే లక్ష్యంతో ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ విజేత హాస్పిటల్‌లో 24 గంటల అత్యవసర వైద్య సేవలు, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణ, అత్యాధునిక వైద్య పరికరాలతో చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పిల్లల వైద్యం, ఆర్థోపెడిక్స్, ఎమర్జెన్సీ కేర్, ఐసీయూ, ప్రసూతి సేవలు, నవజాత శిశు సంరక్షణ, ల్యాబ్ పరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ, అల్ట్రాసౌండ్, ఫార్మసీ, ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ సేవలు, హెల్త్ చెకప్ ప్యాకేజీలు, రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశుభ్రమైన వాతావరణం, రోగులకు స్నేహపూర్వక సేవలు, నాణ్యమైన వైద్యం, సరసమైన చికిత్స ఖర్చుతో ప్రజల విశ్వాసాన్ని పొందడమే తమ లక్ష్యమని నిర్వాహకులు

## తాడిపత్రి పట్టణం 30 వార్డ్ “భగత్ సింగ్ నగర్ లో “సిమెంట్ రోడ్డు పనులు...



తాడిపత్రి, జులై 2 (అనంత ప్రభ)

భగత్ సింగ్ నగర్ లోని చివరి సందు లాస్ట్ లో దాదాపు “10 కుటుంబాలు” నివాసం ఉంటాయి సరైన మౌలిక సదుపాయం లేదు కానీ తాడిపత్రి ఎమ్మెల్యేగా జెసి. అష్మిత్ రెడ్డి గారు వచ్చినప్పుడు నుండి తాడిపత్రి పట్టణంలో అంతా అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## మాజీ డీలర్ జయన్న గారి నూతన గృహ ప్రవేశానికి హాజరైన త్రిమూర్తులు



మడకశిర, జులై 2 (అనంత ప్రభ)

ఈ రోజు అమరాపురం మండలం చిత్నడుగు గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ డీలర్ జయన్న గారి నూతన గృహ ప్రవేశానికి హాజరైన త్రిమూర్తులు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసి గోవర్ధన్ రెడ్డిగారు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజుగారు, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ గారు,

వారితో పాటు రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి నాగభూషణరెడ్డి, మండల కన్వీనర్లు త్రిలోక్ నాథ్, యంజారే గౌడ్, తాలూకా రాజ సెల్ అధ్యక్షులు శివన్న, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, మాజీ సర్పంచ్ అశ్వర్థ, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘునందన్, పట్టణ కార్యదర్శి అక్కంపల్లి నాగభూషణరెడ్డి, బి ఎల్ ఏ భోజ, ఉదుగూరు నాగరాజు, మరియు జిల్లా,నియోజకవర్గ, మండల అనుబంధ విభాగ నాయకులు,మరియు జయన్న సోదరులు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఎస్ఐఆర్ సర్వే ప్రచారం -- ప్రజలకు అవగాహన కల్పించిన టీడీపీ



ఆదోని, జులై 2 (అనంత ప్రభ)

పెద్ద తుమ్మలం గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సిద్ధార్థ్ నాయుడు ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ సర్వేపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బూత్ ఇన్‌చార్జ్‌లు ఇంటింటికీ వెళ్లి సర్వే ఉద్దేశం, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, సర్వే విజయవంతానికి ప్రజలు సహకరించాలని కోరారు

## కదిరి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



కదిరి, జులై 2 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు గురువారం కదిరి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగాతనిఖీ చేసారు.

కార్యాలయంలోని రికార్డులను, వివిధ విభాగాల పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమై, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ మరియు ఎన్నికల విధులకు సంబంధించిన అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మ్యుటేషన్ ఫైళ్లు, ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, మరియు ఎలక్షన్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలపై జేసీ గారు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఓటర్ల జాబితా సవరణలో ఎటువంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రతి అర్జీదారుడి సమస్యను సత్వరమే పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో కదిరి తహశీల్దార్‌రెడ్డి శేఖర్ , సి.ఎస్.డి.టి, ఎన్నికల విభాగం సిబ్బంది, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.







## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలౌ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సం-యపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు
తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్
బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మా-ర్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్ల పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

## వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా
మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.
..........................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము
కావాల్సిన పదార్థాలు
పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా
పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

.................
కివీ ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా
కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.




## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

పీచు ఆహారం
ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్‌జి
వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

## రోగనిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తప్పనిసరిగా తీసుకోవాల్సిందే



వాతావరణం మారినప్పుడు కొంతమంది వ్యాధుల బారిన పడే అవకాశాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు ఈ సమయంలో త్వరగా ఇన్ఫెక్షన్ బారిన పడతారు. బయటి ఆహారం తినడం వల్ల త్వరగా అనారోగ్యానికి గురవుతారు. వైరల్ ఫీవర్, జలుబు, గొంతు నొప్పి, కడుపు ఇన్ఫెక్షన్, కఫం సమస్య మొదలవుతాయి. ఇంటి నివారణ చిట్కాలతో సింపుల్ గా వీటి నుంచి బయట పడొచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు ఈ మూలికలు చక్కగా పని చేస్తాయి.

అశ్వగంధ

వితనియా సోమ్నిఫెరా అని కూడా పిలుస్తారు. అశ్వగంధ ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే ఒక ప్రసిద్ధ మూలిక. ఇది తరచుగా అడాప్టోజెన్‌గా ఉపయోగించబడుతుంది. ఆరోగ్యాన్ని ఇచ్చే సహజ పదార్థం. వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షించే యాంటీ వైరల్ గుణాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. పౌడర్ రూపంలో తీసుకోవచ్చు. కొద్దిగా పంచదారతో పాటు పాలలో అశ్వగంధ పొడి కలుపుకుని తీసుకోవచ్చు. ఉత్తమ ప్రయోజనాలు పొందేందుకు ఈ పాలు రాత్రిపూట తీసుకుంటే మంచిది.

శొంఠి

ఎండిన అల్లం యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్స్ నుంచి మిమ్మల్ని రక్షించడానికి బాగా పని చేస్తుంది. శొంఠి పాలు తాగితే ఎంతటి జలుబు, దగ్గు, కడుపు ఉబ్బరం సమస్య అయినా చిటికెలో తగ్గిపోతుందని నిపుణులు సూచిస్తారు. ఇందులో విటమిన్ ఏ, సోడియం, ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, కాల్షియం, జింక్ ఉన్నాయి. రోగనిరోధక వ్యవస్థని బలోపేతం చేస్తుంది. జింజె రోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. %ఎ%యాంటీ మైక్రోబయల్ లక్షణాలని కలిగి ఉంటుంది. వైరస్ లతో పోరాడుతుంది.

అర్జున్ బార్క్

అర్జున్ బెరడుని టెర్మినలియా అర్జున అని కూడా పిలుస్తారు. ఇది ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే అద్భుతమైన మూలిక. అర్జున్ చెట్టు బెరడు శతాబ్దాలుగా ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, కాపర్, జింక్, పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవన్నీ రోగనిరోధక శక్తిని పెంచడంలో దోహదపడతాయి. దీన్ని తీసుకుంటే జలుబు, జ్వరం, ఒళ్ళు నొప్పులు వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ లక్షణాలను తగ్గిసా-_యి.

పసుపుజి

ఎన్నో ఏళ్ల నుంచి పసుపుని ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. భారతీయులు వంటల్లో తప్పనిసరిగా వేసుకుంటారు. పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. రోగనిరోధక వ్యవస్థని బాలహీనపర్చే కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడుతోంది. వేడి పాలతో కలిపి పసుపుని తీసుకుంటే జలుబు, గొంతు నొప్పి తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

ఈ వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం కోసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చకాయ, కొబ్బరి నీళ్ళు, చెరుకు రసం వంటి వాటిని తీసుకుంటూ మిమ్మల్ని మీరు హైడ్రేట్ గా ఉంచుకోవాలి.

AP 4PG 3- 7- 2026 FRIDAYqxp_Layout 1 02-07-2026 10:33 PM Page 4



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఎస్ఎస్ఎంబీ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com